www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 సెప్టెంబర్ 2023

5

తూర్పుగోదావరి

బాధితులకు అండగా బాధ్యతా సేవా సంస్థ

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అండగా నిలిచారు. బాధితుడు సజ్జా రాముడు కుటుంబాన్ని ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర వస్తువులు, బియ్యం, దుప్పట్లు, చీరలు, నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రావాల్సిన సహాయాన్ని రప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సూరపురెడ్డి జానకి రామయ్య, పిల్లి సుబ్రహ్మణ్యం, చిలుకూరి రామకృష్ణ, ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, సర్వార్ భాష, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై సర్కారు ఉక్కుపాదం

- నిర్బంధానికి నిరసనగా ధర్నా
- నాయకుల అరెస్టు, విడుదల
- జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సిఐటియు, సిపిఎం నాయకులు డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారు. గత నాలుగున్నరేళ్లుగా వివిధ రూపాల్లో తమ సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వివిధ రూపాల్లో వినతిపత్రాలు, నిరసన రూపంలో తెలియచేశారు. అయినా జగన్ సర్కార్ నుంచి ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. పైగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న వారిపై క్రూర నిర్బంధంతో అణిచివేసేందుకు జగన్ ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదాన్ని మోపుతోంది. అయితే కార్మికోద్యమాల్ని, ప్రజా ఉద్యమాలను అణచివేయటం సాధ్యం కాదని రుజువు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బెదిరింపులు, హెచ్చరికలకు భయపడని అంగన్‌వాడీలు వెనకడుగు వేయరని మరోసారి నిరూపించారు. అంగన్‌వాడీలు సోమవారం చలో విజయవాడకు సిద్ధమయ్యారు. ఎక్కడికక్కడ వారిని గృహనిర్బంధాలు, అరెస్టులు పాల్పడినా మొక్కవోని దీక్షతో తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. రైల్వేస్టేషను, ఆర్టీసీ డిపోల వద్ద దొరికిన వారిని దొరికినట్టు ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. విజయవాడకు వెళ్లకుండా అడ్డుకుని ఆదివారం రాత్రి తొమ్మిది గంటల వరకూ అంగన్‌వాడీలను నిర్బంధించి వ్యక్తిగత పూచీకత్తులతో విడుదల చేశారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ సోమవారం అంగన్‌వాడీలు రాజమహేంద్రవరంలో శాంతియుత నిరసనకు సమాయత్తమయ్యారు. శ్యామలా సెంటర్లో ధర్నా ప్రారంభించారు. కొద్ది సమయానికే పోలీసులు పలు రూపాల్లో అడ్డంకులు సృష్టించారు. ధర్నా ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని, లేనిపక్షంలో అరెస్టులు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. శాంతియుతంగా ధర్నా చేసుకునే హక్కు తమకు ఉందని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. ధర్నాను విరమించేది లేదని తెగేసి చెప్పారు. దీంతో టు టౌన్ సిఐ పి.గణేష్ ఆదేశాలతో పోలీసులు అంగన్‌వాడీలు, నాయకులపై దాష్టీకానికి పాల్పడ్డారు. కార్యకర్తల చేతుల్లో ఫ్లెక్సీలను లాక్కున్నారు. ప్రతిఘటించిన అంగన్‌వాడీలు, నాయకులను ఈడ్చుకుంటూ వెళ్లి పోలీసు వాహనాల్లో పడవేశారు. ఈ పెనుగులాటలో కొంత మంది అంగన్‌వాడీలు, నాయకులు గాయపడ్డారు. పోలీసుల అత్యుత్సాహంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు భయానక వాతావరణం నెలకొంది. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందర బాబు, బి.రాజులోవ, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్‌లతోపాటు, ఇతర నాయకులను అరెస్టు చేసి టూ టౌన్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను జగన్ విస్మరించారన్నారు. సిఎం హోదాలో నేడు అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీలను అణిచివేయడం సరికాదన్నారు. గ్రాట్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం, నాయకులు ఎస్ఎస్.మూర్తి, రాంబాబు, రాజా, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మార్త, సుజాత, శారద, రామలక్ష్మి, పుష్ప, మరియమ్మ, తదితరులు ఉన్నారు. **తాళ్లపూడి** తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం విజయవాడలో తలపెట్టిన మహా ధర్నాను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ తాళ్లపూడిలో అంగన్‌వాడీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి పైడిమెట్ట జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. కోర్కెల సాధన కోసం వివిధ రూపాలలో ఆందోళన కొనసాగిస్తామని సిఐటియు నాయకురాలు జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఐ.రమణ, సిహెచ్ కనకదుర్గ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నాకు మద్దతుగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవను లాక్కెళ్తున్న పోలీసులు, సిపిఎం నాయకుడు పవన్ అరెస్ట్

ఫ్లెక్సీలను లాక్కుంటున్న పోలీసులు

అరెస్టులు అప్రజాస్వామికం : ఎస్ఎఫ్ఐ

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు శాంతియుతంగా విజయవాడలో మహాధర్నా నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వకుండా ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలకు పాల్పడటం అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడిచిపెట్టాలని, అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు జయకర్ డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వం దొడ్డిదారిలో ఆర్డినెన్స్ ద్వారా తీసుకొస్తున్న జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో మరియు ఎపి సిపిఎస్‌ఇఎ తరఫున సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన చేయాలని పిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయకర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తానని చెప్పిన నేటి సిఎం జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లు కావస్తున్నా ఎందుకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఏదైతే హామీ ఇచ్చారో ఆ ప్రకారమే పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని ఇతరత్రా ఏ విధమైన మోసపూరితమైన విధానాలు అంగీకరించమని, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న పాత పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రంలో మాత్రమే ఎందుకు అమలు కాదని ప్రశ్నించారు. పాత పెన్షన్ విధానం అమలు అవుతున్న రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలు పర్యటించి తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీని సిఎం జగన్ నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం తీసుకొస్తున్న జిపిఎస్ విధానంలో ఉన్న లోపభూయిష్టాలు, అనైతికమైన విధానాలను ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏమాత్రం అంగీకారం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి శేషబ్రహ్మం, రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ ఎం నరహరి, ట్రెజరర్ లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు సుదర్శనరాజు, ఎపి సిపిఎస్ఇఎ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకట్, విఆర్‌ఓ సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రెండు బోగీలతో షటిల్ సర్వీసులు నడపాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాజమహేంద్రవరం - కొవ్వూరు మధ్య రైల్వే శాఖ ద్వారా రెండు బోగిలతో షటిల్ సర్వీసును నడపాలని సిపిఎం పట్టణ కమిటి కోరింది. రోడ్డు కం రైలు బ్రిడ్జిపై నెల రోజులపాటు రాకపోకలను నిలుపుదల చేసిన నేపథ్యంలో సిపిఎం నాయకులు పడాల గంగాధర్, దగ్గు రాధాకృష్ణలు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబును సోమవారం వినతిపత్రాన్ని అందించారు. బ్రిడ్జిపై రాకపోకలను నిలుపుదల చేయడం వల్ల ప్రజలు అనేక వ్యయప్రయాశలకు గురవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రభుత్వం రైల్వే శాఖ అధికారులను సంప్రదించి రెండు బోగిలతో కొవ్వూరు-రాజమహేంద్రవరం మధ్య రెండు బోగిలతో షటిల్ సర్వీసులను నడపాలని, అలాగే లాంచీల సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు కొరారు

సభ్యులకు10 శాతం డెవిడెండ్ చెల్లింపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నికర లాభంలో 10 శాతం డెవిడెండ్‌ను సభ్యులకు చెల్లించినట్లు చివటం పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కొరారు సత్యనారాయణ తెలిపారు. సోమవారం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022-23 సంవత్సరంలో సొసైటీలో రూ.10.17 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే 13 శాతం వ్యాపారం పెరిగిందని చెప్పారు. 867 మంది సభ్యులున్న తమ సొసైటీలో సభ్యులకు వరుసగా మూడవ సంవత్సరం కూడా డెవిడెండ్ చెల్లించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు బి.సూర్యనారాయణ, ఇ. మీరయ్య, సిఇఒ వి.సత్యనారాయణ, పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బండి

ప్రజాశక్తి - దేవరపల్లి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బండి సూర్యప్రకాష్‌రావు ఎంపికయ్యారు. కాకినాడలో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఈయన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికల కావడం పట్ల దేవరపల్లి మండల శాఖ కమిటీ అభినందనలు తెలిపింది.

బాబు వెన్నంటే ఉంటాం..

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలు సోమవారం కొనసాగాయి. జిల్లావ్యాప్తంగా పలు మండల కేంద్రాలతోపాటు, పలు గ్రామాల్లోనూ రిలే నిరహారదీక్షలు, కొవ్వొత్తుల ర్యాలీలు, కాగడాల ప్రదర్శనలు సాగాయి. **రాజమహేంద్రవరం** కోరుకొండ రోడ్డులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 13వ రోజు కొనసాగాయి. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు. చంద్రన్నకు తోడుగా మేము సైతం అంటూ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ విభాగాల సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు సోమవారం కొనసాగాయి. కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నదీ దీక్షలో మాజీ మంత్రి కేఎస్ జవహర్, టిడిపి సీనియర్ నేత జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, జనసేన నాయకులు టివి రామారావు, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు సిహెచ్ సుభాషిని, గంటా కష్ణ, టిడిపి నాయకులు నామన పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** బొమ్మూరు సెంటర్లో జరుగుతున్న టిడిపి రిలే నిరహారదీక్షలో రూరల్ నియోజకవర్గం పరిశీలకులు అంగర రామ్మోహన్రావు, కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెలుగుబంటి రఘురామ్, చెల్లుబోయిన శ్రీనివాస్, మార్ని వాసుదేవ్, మజ్జి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. **పెరవలి** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో కానూరు గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ దీక్షకు జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముళ్ళపూడి బాపిరాజు, అతికాల రామకష్ణమ్మ(శీను), సింహాద్రి రామకష్ణ, బొడ్డు రామాంజనేయులు, జనసేన నాయకులు పిప్పర రవి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ముక్కామల సెంటర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరంలో చేపట్టిన సంతకాల సేకరణలో 9 పదుల సింహాద్రి సీతమ్మ పాల్గొని సంతకం చేసి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పిప్పర రవికుమార్,కాకర్ల నాని, కోటిపల్లి మురళి చక్రవర్తి, రేలంగి ఏసు, తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో జరుగుతున్న దీక్షలో ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని

ఘనంగా ఎంపిపిల రెండేళ్ల పండుగ

ప్రజాశక్తి - గోకవరం, ఉండ్రాజవరం

మండల పరిషత్ పాలక వర్గాలు పదవీ బాధ్యతలను చేపట్టి రెండేళ్లు పూర్తియిన సందర్భంగా రెండేళ్ల పండుగను నిర్వహించు కున్నారు. గోకవరంలో జరిగిన రెండేళ్ల పండుగ కార్యక్రమంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేక్ కట్ చేసి పాలకవర్గం సభ్యులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు, చిరు ధాన్యాలతో వండిన వంటకాలు దుకాణాన్ని ఎంపిపి, జడ్‌పిటిసి దాసరి శ్రీరంగ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, ఎంపిడిఒ కె పద్మజ్యోతి, వైస్ ఎంపిపిలు మడిక మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉండ్రాజవరంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా జడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్యతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపిడిఒ జివిఎస్ఆర్‌కె రాజు, పలువురు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న ఎంపిపి, ఇతర సభ్యులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజనం కార్మికులు సోమవారం ధర్నా చేపట్టారు. జిల్లాలోని పలు మండలాల నుంచి కార్మికులు కలెక్టరేట్‌కి చేరుకుని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు చిట్టా బేబీ మాట్లాడుతూ పాతికెళ్ళు పైబడి మధ్యాహ్నం భోజనం కార్మికులుగా పనిచేస్తున్నా ప్రభుత్వం కేవలం రూ.3000 మాత్రమే వేతనంగా ఇస్తుందన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే విద్యార్థులకు ఇచ్చే మెనూ ఛార్జీలు మాత్రం పాతాళంలోనే ఉన్నాయన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్ మధ్యాహ్న భోజనం కార్మికులకు హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక వారి ఊసే లేకుండా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. రాగిజావ కాయడానికి అదనపు గ్యాస్ బండ ఇవ్వాలని, వంట పాత్రలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రాజకీయ తొలగింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు నాగమణి, అమ్మాజీ, సత్యవతి, సత్యవతి, మిడ్డే మీల్ కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మిడ్డే మీల్స్ వర్కర్స్

ప్రకృతి పంటలనే వినియోగించాలి

ప్రజాశక్తి - పెరవలి

ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయ పంటలను వినియోగించుకోవాలని జిల్లా ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకష్ణ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఉత్పత్తుల వినియోగంపై స్టాల్‌ను ఎంపిపి కె..సీతారాం ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలు వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, తహశీల్దార్ టి. రాజేశ్వరి, ఎంపిటిసి రాపాక ప్రమీల కుమారి పాల్గొన్నారు

ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం కళ్యాణ మండపంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వేమగిరి పరమహంస కంటి ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు సేవలు అందించారు. 12 మందికి ఆపరేషన్లు చేయాలని గుర్తించగా మరో 36 మందికి అవసరమైన కళ్ళజోళ్ళను, మందులను అందజేశారు.

టీచర్‌పై వచ్చిన అభియోగంపై డివైఇఒ విచారణ

ప్రజాశక్తి - చాగల్లు

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్‌పై వచ్చిన అభియోగంపై డివైఇఒ ఎన్.రవీంద్ర విచారణ చేపట్టారు. విద్యార్థులను కులం పేరుతో దూషించినట్లు దళిత సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయన సోమవారం దళిత నాయకులు, విద్యా కమిటి సభ్యులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులతోనూ భేటీ అయ్యారు. ఆ టీచర్‌పై వచ్చిన అభియోగాలపై సేకరించిన వివరాలతో నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందచేస్తానని తెలిపారు. ముందుగా పాఠశాలలోని టాయిలెట్లు పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు.

విద్యుత్ లైన్ వద్ద అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - చాగల్లు

విద్యుత్ లైన్లు ఉన్న ప్రాంతాల్లో రైతులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ ఎడి పి అచ్యుతాచారి సూచించారు.కలవలపల్లి, ఉనగట్ల గ్రామాల్లో కొబ్బరి మరియు పామాయిల్ రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ తోటల్లో గెలలు కోసే సమయంలో 33 కెవి విద్యుత్ లైన్ ఉన్నదనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కార్మికుల ప్రాణాలు పోకుండా కాపాడవలసిన బాధ్యత రైతులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓనగట్ల, కలలపల్లి కొబ్బరి రైతులతోపాటు, విద్యుత్ శాఖ ఎఈ సుంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నాలుగేళ్ల నుంచి నిద్రపోతున్న నాయకుల్ని మేల్కొల్పడం మాత్రం చాలా కష్టం రా..!!

యుటిఎఫ్ స్వర్ణోత్సవ జాతాకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

యుటిఎఫ్ జాతాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కడియం

శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకూ ప్రారంభమైన యుటిఎఫ్ స్వర్ణోత్సవ జాతా సోమవారం కడియంకు చేరుకుంది. ఈ సందర్భంగా కడియం మండలంలోని యుటిఎఫ్‌కు చెందిన ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బ్రాహ్మణ రేవులో ఏర్పాటు చేసిన యుటిఎఫ్ అరుణ పతాకాన్ని, 50వ వసంతోత్సవ పైలాన్‌ని యుటిఎఫ్ సీనియర్ నేత కె.వీరభద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్యాభివద్ధికి గత 50 ఏళ్లుగా యుటిఎఫ్ అలుపెరగని కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు అరుణ కుమారి, షరీఫ్, ఇవిఎస్ఆర్ ప్రసాద్, విజయ గౌరీ, చిలుకూరి శ్రీనివాసరావు, అనిత, ఆనంద విజయ్ కుమార్, ఆకుల వీర్రాజు, అబ్బాయి, వేదుల శాస్త్రి, ఫ్లోరెన్స్, సూరిబాబు, హనుమంతరావు, రాజు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిసెంట్లకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - సీతానగరం

ఉపాధి హామీ పథకంలో సంవత్సరాల తరబడి పని చేస్తున్న ఫీల్డ్ అసిసెంట్లకు కనీస వేతనం ఇవ్వాలని ఫీల్డ్ అసిసెంట్ల యూనియన్ నాయకులు కోరారు. ఎపి ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు మండలానికి చెందిన ఫీల్డ్ అసిసెంట్లు ఎంపిడిఒ రమేష్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ అధ్యక్షులు కోడెల్లి ప్రకాష్ మాట్లాడుతూ పదిహేడు సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఇకనైనా ఉద్యోగ భద్రత కల్పించి, ఫీల్డ్ అసిస్టెంట్లకి కనీస వేతన చట్టం అమలు చేసి నెలకు రూ.26 వేలు జీతం ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య రీత్యా హెల్త్ కార్డులు ఇవ్వాలని, అర్హతలు బట్టి ఫీల్డ్ అసిస్టెంట్లకి పదోన్నతులు కల్పించాలని అన్నారు. టార్గెట్ విధానాన్ని రద్దు చేసి, చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్స్ కుటుంబాలకి 10 లక్షల ఎక్సగ్రేసీయా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిసెంట్లు సుంకవల్లి పోశారావు, బందెల వెంకట రామారావు, కె. భాస్కరావు, పి. రామకష్ణ, జి. శేఖర్ ు పాల్గొన్నారు.



ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న ఫీల్డ్ అసిసెంట్లు

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 9 మంది అరెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేసి 9 మందిని అరెస్టు చేసినట్లు ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఈ ఘటనలో రూ.65 వేల నగదు, 9 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కాకినాడ పట్టణం అశోక్ నగర్ చెందిన బండి రాజా (32) సామర్లకోటలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు సామర్లకోటలోని ఎరువుల కర్మాగారంలోని సచివాలయంలో విఆర్ఎ పని చేస్తున్నాడు. భార్య ఉద్యోగ రీత్యా కొంతకాలంగా వారు సామర్లకోట పట్టణంలో నివాసం ఉంటున్నారు. సోమవారం రాజా అతని భార్య ఆశ డబ్బుల విషయమై గొడవ పడ్డారు. అనంతరం భార్య ఆశ విధులకు వెళ్లిపోగా రాజా తాను నివాసముంటున్న ఇంటిలోని తలుపులు గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్ ఉరివేసుకున్నాడు. గమనించిన బంధువులు వెంటనే అతనిని క్రిందకు దించి సామర్లకోట గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే రాజా చనిపోయినట్టు ధ్రువీకరించారు.

పరారీలో బాలిక హత్య కేసు నిందితుడు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన పదేళ్ల బాలిక ప్రవీణ్ కుమారి హత్య కేసులో నిందితుడు బత్తిన నాని పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. బాలిక తల్లి జ్యోతికి బంధువైన నిందితుడు నాని తరచుగా వారి ఇంటికి వెళ్తూవుండేవాడు, ఈ నేపథ్యంలో బాలికను కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. బాలిక ప్రవీణ కుమారి తల్లి జ్యోతి కొండయ్యపేటకు చెందిన భర్త ద్రోణ వీర్రాజుతో మనస్పర్ధల కారణంగా విడిపోయి ఆమె తల్లితో కలిసి ఎన్టీఆర్ కాలనీలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. నిందితుడు నాని తరచుగా ఆమె ఇంటికి వచ్చేవాడన్నారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తూ నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామన్నారు.

ఆందోళనకు మద్దతు తెలుపుతున్న జనసేన, టిడిపి నాయకులు

ఆచూకీ తెలిపితే రూ.10 వేల బహుమతి

పరారీలో ఉన్న నిందితుడు బత్తిన నాని ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు బహుమతి ప్రకటించినట్లు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. అతని కోసం పోలీసు బందాలు గాలిస్తున్నట్లు చెప్పారు. డిఎస్‌పి లతా కుమారి పర్యవేక్షణలో సిఐ అబ్దుల్ నబీ, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు నిందితుడి కోసం గాలిస్తున్నాయన్నారు.

నిందితుని వెంటనే అరెస్టు చేయాలని ధర్నా

బాలికను కిరాతకంగా హత్య చేసిన నిందితుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎన్టీఆర్ కాలనీవాసులు, మహిళలు స్థానిక పెట్రోల్ బంక్ గుర్రాల సెంటర్లో ధర్నా నిర్వహించారు. కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు సిపిఎం, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. జనసేన నాయకులు టి.బాబు, ఒ.గణేష్, సిపిఎం మండల కార్యదర్శి ఎన్.సూరిబాబు, డి.క్రాంతికుమార్ పాల్గొన్నారు. సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ సురేష్ అక్కడికి చేరుకుని నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అతి త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి -కరప

అరట్లకట్ట పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్.శ్రీనివాసరావు సోమవారం విచారణ జరిపారు. రూ.2.20 లక్షల దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారించారు. అదే గ్రామానికి చెందిన చోడగం సూరిబాబు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, దీనిపై పూర్తి విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ విస్తరణ అధికారికి పంపించామని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినట్టు చెప్పారు.

స్వచ్ఛతాహి సేవ ర్యాలీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విద్యార్థుల ద్వారా పరిశుభ్రతపై ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియా థీమ్‌తో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు పాఠశాలలో వివిధ అవగాహనా కార్యక్రమాలు ప్లాన్ చేసినట్లు ఆయన తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం ఆధ్వర్యంలో పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ సాగించారు. ఈ ర్యాలీలో టీచర్లు కె.అరుణ, ఎ.ఎల్.కుమారి, వి.హెచ్.భద్ర, బాల శైలజ, లక్ష్మీదుర్గ, శంకర్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం

వేణుగోపాలరావు నాయుడుకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో యానాం పట్టణ మేయర్‌గా వ్యవహరించిన కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు వర్ధంతిని సోమవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, ఎసిఎలు శివ సూరకాశా, పువ్వుల వీరభద్ర స్వామి, కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్ దయాళ్ జయంతి

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెబిఎ కళాశాల హెచ్ఎం చింతపల్లి కృష్ణ సుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడారు. ముందుగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

పెద్దాపురం : తూర్పుపాకలులో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణాలకు సోమవారం గ్రామ సర్పంచ్ పడాల అన్నపూర్ణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పడాల వీర్రాఘవులు, కాంట్రాక్టర్ సర్పంచ్ మారెడ్డి శ్రీనివాస్, వైసిపి ప్రెసిడెంట్ పట్ల గంగారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన ఏలేరు నీటిమట్టం

ఏలేశ్వరం : ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఏలేరు నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నట్లు రిజర్వాయర్ అధికారులు తెలిపారు. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లకు గాను 77.15 మీటర్ల నీటి నిలువలు ఉన్నాయి. దీంతో అధికారులు ఇన్‌ఫ్లో ద్వారా 800 క్యూసెక్కులు, వైఎలెంసి ద్వారా 100 క్యూసెక్కులు, నీటిని విడుదల చేస్తున్నారు.

ముగిసిన కోడింగ్ కార్నివాల్

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో దిశ, వృత్తిపరమైన కార్యకలాపాల్లో భాగంగా కోడింగ్ కార్నివాల్ కాంపిటీషన్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో కోడింగ్ స్కిల్స్‌ను పెంచే ఇటువంటి కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో వివిధ బ్రాంచ్‌లకు సంబంధించి సుమారు 135 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 3 దశల్లో ఈ కాంపిటీషన్ నిర్వహించారు.

'ఆదిత్య'కు ఉత్తమ స్థానం

పెద్దాపురం : ఆదిత్య స్కూల్ చరిత్రలో రాష్ట్ర స్థాయిలో 595 మార్కులు సాధించి మూడో స్థానం సాధించడం చాలా అభినందనీయమని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్.శృతిరెడ్డి తెలిపారు. పదో తరగతి ఫలిక్స్ ఫలితాల్లో స్థానిక పాఠశాల విద్యార్థి కె.తరుణ్ ప్రసన్న కార్తీక్ 595 మార్కులతో రాష్ట్రంలో మూడో స్థానం సాధించిందన్నారు. ఆదివారం గుంటూరు జిల్లాలో రాష్ట్ర పాఠశాలల కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ విద్యార్థి కార్తీక్ ప్రశంసాపత్రం అందించి సత్కరించారన్నారు. తనను ప్రశంసించి బహుమతి అందజేశారన్నారు.

గ్రామకంఠం భూమి ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ జల్లవారిపేటలోని సర్వే నెంబర్ 403, 404/1 ఎ గ్రామ కంఠం భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడి గ్రామానికి అప్పగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. సుమారు 50 సెంట్లు గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయించి తమ గ్రామానికి ఇవ్వాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దారు పోతురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, బేకుమూడి ఈశ్వరరావు, పి.రమేష్, వడ్డి ఏడుకొండలు, పులపకూర గోపాలకృష్ణ, నేరేడుమిల్లి త్రిమూర్తులు, మందనక్క తతులు రాజు, నేరేడుమిల్లి స్వామి, కాశి సతీష్, దాసరి సూరరాజు, కొప్పల భైరవ స్వామి, నేరేడుమిల్లి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల క్రితం గ్రామకంఠం భూమి పెద్ద గొయ్యి ఉండేదని దాన్ని గ్రామస్తులు పూడ్చుకుని గ్రామ అవసరాలకు శుభకార్యాలకు, ఆటపాటలకు ఉపయోగించుకుంటున్నారన్నారు. గతంలో ఉపాధి హామీ పథకంలో కొబ్బరి మొక్కలు వేశారన్నారు. గ్రామస్తులే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి మట్టితో ఫిల్లింగ్ చేయించారని, అటువంటి భూమిని కాకినాడకు చెందిన ఒక ప్రైవేటు వ్యక్తి భూమి తనదని ప్రైవేట్ సర్వే చేయిస్తూ ఉండగా గ్రామస్తులు అడ్డుకున్నట్లు చెప్పారు. ఏళ్ల తరబడి గ్రామస్తుల ఆధీనంలో ఉన్న ఆ భూమిని సర్వే చేయించి అధికారికంగా ఆ గ్రామానికి ఇవ్వాలని ఈశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి -కాకినాడ రూరల్

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కాకినాడ 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్ పేర్కొన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి సహాయం అందించేందుకు హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ అధినేత లక్ష్మీ నాగేంద్ర బాధితునికి సోమవారం ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో దైవకృప, భువనేశ్వరి, ఆదారి వసంత, సూర్యావతి, శాంతి, వెంకటలక్ష్మి దుర్గ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మానవత్వాన్ని పెంపొందించు విద్యావశ్యకత' అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బివిఎల్ నాయుడు తెలిపారు. మానవతా, నైతిక విలువలు తగ్గుతున్న నేపథ్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సెమినార్‌కు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వం, నైతిక విలువలు లేని సమాజాన్ని ఊహించడం చాలా కష్టం అని అన్నారు. మానవతా విలువలు నశించిపోతే క్రైమ్ రేట్ పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువల పెంపొందించే పుస్తకాలను చదవాలని తెలిపారు. సత్య సాయి బాబా సేవా సంస్థల స్టేట్ ప్రాజెక్ట్ డాక్టర్ డిఎస్‌డి.శ్యామల, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్వాలిటీ ఇంచార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, దివాకర రావు పాల్గొన్నారు.

కల్వర్టులు నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీలో బొడ్డువానిలంక పాత కోరంగి వరకు నిర్మిస్తున్న రహదారిలో సాగునీరు కోసం రైతాంగం ఏర్పాటు చేసుకున్న తూరల స్థానంలో శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు వేగిరాజు రామరాజు, మేడిశెట్టి కృష్ణ, చంద్రాల బుజ్జి సోమవారం విలేకరులతో మాట్లాడారు. గొల్లలరేవు వంతెన నుంచి పాత కోరంగి వంతెన వరకు సుమారు రూ.కోటి 80 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బిటి రోడ్డుకు ఇరువైపులా రైతుల పొలాలకు సాగునీరు వెళ్లడానికి రైతులు తూరలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మిస్తున్నందున తూరల స్థానంలో కల్వర్టులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. వర్షాకాల సమయంలో రహదారిపై వెళుతున్న ట్రాఫిక్ వల్ల బలహీనంగా ఉన్న ఈ తూరలు కదిలిపోయి సాగునీరికి ఆటంకం కలుగుతుందని, శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందని చెప్పారు.

విప్రో ఇంటర్న్‌షిప్‌తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం సెనేట్ హాల్లో ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విప్రో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు సెలక్షన్స్ నిర్వహించారు. ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొఫెసర్ జెవిఆర్.మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విసి జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు, సాధిక అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. విప్రో వంటి మల్టీనేషనల్ కంపెనీ ఇచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. పరిశ్రమలకు చెందిన ఉద్యోగులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా మంచి పేటెంట్లు, పబ్లికేషన్స్ వచ్చి యూనివర్శిటీ స్థాయి పెరుగుతుందన్నారు. ఇన్ఛార్జి డైరెక్టర్ కె.వెంకటరెడ్డి, యునిసెక్ ప్రిన్సిపల్ ఎంహెచ్.ఎం.కృష్ణప్రసాద్, సిఎస్ఇ విభాగాధిపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

[illegible]

సెల్ : 99661 90838

మహారాష్ట్రం 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 113/2021 in
O.S. No. 56/2018

Between:
Nekkanti Veerraju
...Petitioner/Plaintiff
AND
Katta Raghu Prasad and Others
...Respondents

12. Katta Anuradha, W/o. late Raghu Prasad, Hindu, aged 59 years, House wife, D.No. 75-7-7, Round Park, Prakash Nagar, Rajamahendravaram.
...12th Respondent/ Defendant

పై నంబరు పిటీషన్‌లో 12వ రెస్పాండెంట్/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపిన మీరు వారిని ఉద్దేశపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 06-10-2023 సంజ తేదీ ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.నవీన్‌కుమార్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
25-09-23 సెల్: 9848413708

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

ప్రజాశక్తి - మండపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని డిఇఒ ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి సమావేశపు హాలులో అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో రూపాంతర శిక్షణ, నూతన ఆవిష్కరణలపై ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించేందుకు రూపాంతర శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రూపాంతర శిక్షణ విద్యార్థులకు సద్వినియోగం అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలరన్నారు. మంగళ,

మాట్లాడుతున్న అరబిందో సొసైటీ ప్రతినిధి

బుధవారాల్లో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నూతన ఆవిష్కరణలకు, బోధనాభ్యసన పద్ధతుల మార్పిడికి జ్ఞాన కేంద్రాలుగా ఉండాలన్నారు. మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. అలాగే వీరాభ్ 3.0 కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలన్నారు. ఫోటోలు, వీడియోలు, వెబ్ లింకులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. త్వరలో జరిగే నాస్ కార్యక్రమానికి ఇప్పటి నుంచే విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఎంఇఒ పి.రాంబాబు, అరబిందో సొసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ వెంకట్, జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేష్, సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ ఎంవిడి.సత్యనారాయణ, ఎంఇఒలు ఎన్.రామచంద్రరావు, సిహెచ్వి.సోమిరెడ్డి, పి.లక్ష్మణమూర్తి, కె.తాతారావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : శ్రీకాంత్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలెంలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి వైసిపి సర్కారు పథకాలను వివరించారు. వాటి తాలూకు ఆరా తీశారు. జడ్‌పిటిసి సభ్యుల గెద్దం సంపదరావు, సర్పంచ్ సమ్మా మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసి సమ్మ మండల అధ్యక్షుడు పెట్ల అప్పారావు, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ చైర్మన్ పెయ్యల రమణ, వైసిపి రైతు, ఎస్సీ, బిసి సెల్, యువజన విభాగాల మండల అధ్యక్షులు చిక్కం బాబ్బు, పి.కొండబాబు, వై.పల్లంరాజు, ఒ.విజయకుమార్, ఎఎంసి డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు విరాళం

ప్రజాశక్తి -ఐ పోలవరం

మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకి సోమవారం అదే గ్రామానికి చెందిన జంపన సుబ్బరాజు దంపతులు రూ.లక్ష చెక్కును ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణకు సోమవారం అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో శేషవస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలే రాజబాబు, జంపన కృష్ణంరాజు, భూపతి రాజు సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

బాలికకు రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

గెద్దాడకు చెందిన రొంతులపూడి రమేష్ కుమార్తె గుండె సర్జరీ కారణంగా వైద్య పరీక్షల నిమిత్తం జై భీమ్ సేవ సమితి గ్రూప్ సభ్యులు సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల నాగరాజు, తాడి సహదేవ్, ఏలూరి గోపీ, తోట సుభాష్, జవ్వాది సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.1.20 లక్షల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం పశువైద్యశాలలో డైలీ కూలీగా పనిచేస్తున్న బూరయ్య అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. అతని కుటుంబ సభ్యులకు కె.గంగవరం, రామచంద్రపురం పశు వైద్య సిబ్బంది రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని జిల్లా పశు వైద్యాధికారి ఎం.వెంకటేశ్వరరావు రామచంద్రపురం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకు ఒ.రామకృష్ణ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ పశువైద్యాధికారి వి.కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

విజేస్‌లో ఘనంగా ప్రపంచ ఫార్మసీ దినోత్సవం

ప్రజాశక్తి - రాజానగరం

విజేస్ ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫార్మాసిస్టులు ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవిడ్-19 సంక్షోభం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య వ్యవస్థల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి ఫార్మాసిస్టులపై అవగాహన పెంచడానికి ఈ థీమ్ దోహదం చేస్తుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ ఫార్మసీ అనేది ఔషధ శాస్త్రాన్ని రసాయన శాస్త్రంతో అనుసంధానించే ఒక అభ్యాసం అన్నారు. ఆధునిక

ప్రతిజ్ఞ చేస్తున్న యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు

సమాజంలో, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంద న్నారు. ఎన్‌విఐ.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త వ్యాధులు, వైరస్‌ల దృష్ట్యా ఉంచకుని దానికి తగినట్టుగా కొత్త మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం అని అన్నారు. కళాశాల చైర్ పర్సన్ ఎం.శకుంతల మాట్లాడుతూ డాక్టర్ వ్రాసిన సూచిని గుర్తిస్తే ఔషధ ఎంపిక మోతాదు వినియోగ విధానం సమస్త అవగాహన కల్పించేది ఫార్మసిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రకళా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామానికి చెందిన బొల్లం ప్రసాద్, S/o. శ్రీరాములు అను నాకు పాస్‌పోర్టు నెంబరు M177793 కలదు. మా ఇంటి దగ్గర నుండి ది. 03-09-2023వ తేదిన జిరాక్స్ నిమిత్తం చాగల్లు సెంటర్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసు, ఫోన్ నెంబరుకు తెలియచేయవలెను.

అడ్రస్: బొల్లం ప్రసాద్
S/o. శ్రీరాములు, డో.నెం. 7-55
చాగల్లు గ్రామం, చాగల్లు మండలం,
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9573688546, 9985940904

మహారాష్ట్రం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 968/2022 in
A.T.C. No. 2/2019

Between:
Katta Suryanarayana @ Simhabaludu ...Petitioner
AND
Kaki Jagadeka Sekhar and others
...Respondents

R-4: Muddana Chintamma @ Sridevi, W/o. Mangapati, Hindu, aged 55 years, House Wife, R/o. AP Housing Board Colony, Lalacheruvu, Rajamahendravaram.
...4th Respondent

పై నంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 11-10-2023 సంజ తేదీ ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.సురేష్‌కుమార్
రాజమండ్రి ఆర్.టి.కృష్ణ
25-09-23 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the 5th Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 666/2020

Between:
Canara Bank (Erstwhile Syndicate Bank) Madhura Nagar Branch, Kakinada ...Plaintiff
AND
Malireddy Lakshmi ...Defendant

To:
Malireddy Lakshmi,
W/o. Satyam, aged 57 years, Business, D.No. 16-23-43/2, Dairy Farm Centre, Kakinada.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 29-9-2023వ తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 నిలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.RAMAKANTH
Advocate, Kakinada
Cell: 9849215992

అబ్బుర పరిచిన మాదిగమాస్టీల విన్యాసాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామంలోని అరుంధతి పేట బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాదిగమాస్టీలు చేసిన పలు సాహస విన్యాసాలు అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మాదిగమాస్టీలు కొయ్య కర్రలను కట్టడం, తలపై బండ రాయి కొట్టించుకోవడం, ఐదు క్వింటాళ్ల రాతి రోళ్లు గుండెపై పెట్టుకొని వాటిలో పోసిన ధాన్యం దంచడం, రాతి రాళ్లు పైకి విసిరి ఛాతీ కాయడం, కొబ్బరి కాయ పై విసిరి తలపై పగలు కొట్టడం, నాలుగు ట్రాక్టర్లను ఒకే సారి తాడు కట్టి లాగడం వంటి సాహస విన్యాసాలు ప్రదర్శించారు. అరుంధతి కాలనీలో ఈ సాహస విన్యాసాలు ప్రదర్శిస్తామని మాదిగ మాస్టీలు తెలిపారు. తరతరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. అరుంధతి కాలనీలో ప్రదర్శనలిస్తూ వారు పెట్టిన ఆహారం తీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమకు ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. అసలు తమను గుర్తింపు కూడా ఉండట్లేదని వాపోయారు. ప్రభుత్వం తమ వృత్తిని గుర్తించి సహకారం చేసిన దాఖలాలు ఇంతవరకు లేవన్నారు. ఈ విన్యాసాల్లో అన్నం రాంబాబు, అన్నం యేసు, చిలకా సుబ్బారావు,బుద్ధుల భీమ రాజు, చిలకా అబ్బులు, మన్యం ఆంజనేయులు, మన్యం జగపతి, ఎం.వెంకన్న, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

THE BAR ASSOCIATION, RAJAHMUNDRY

TENDER NOTICE

One Tree is going to be placed in Public auction in the premises District Court Complex, behind Bar Association, Building, Rajamahendravaram on 29-09-2023 at 10 AM mentioned below.

S.NO.	DESCRIPTION OF ITEM	QUANTITY
1	Live tree (Nidra ganneru)	1

Note:
1) Auction procedure will be commenced at sharp 10 AM on 29-09-2023. The intended participants can verify the tress from 9.30 AM on the same day before conducting auction.
2) The auction purchaser has to cut the trees at his own expenses including transport charges and submit PAN number and Aadhar number at the premises of the auction.
3) The auction purchaser has to pay the amount in time to enable this association to remit the same to the Government account.
4) All the rights are reserved with the association regarding auction procedure in all aspects.

Rajahmundry Sd/- PRESIDENT
Dt. 26-09-2023 BAR ASSOCIATION

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లాల సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189